Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 144 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 13 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

# ఏపీలో ఘోర బస్సు ప్రమాదం

**- ప్రధాని మోదీ పరిహారం ప్రకటన - అల్లూరి సీతారామరాజు జిల్లాలో లోయలో పడిన యాత్రికుల బస్సు - ప్రమాదంలో 8 మంది భక్తులు అక్కడికక్కడే మృతి - మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళుతున్న ఓ ప్రైవేటు బస్సు లోయలో పడిపోవడంతో 8 మంది దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం ప్రకటించారు. వివరాల్లోకి వెళ్తే..చిత్తూరు జిల్లాకు చెందిన 37 మంది యాత్రికులు ఓ ప్రైవేటు బస్సులో భద్రాచలం దర్శనం ముగించుకుని అన్నవరం బయలుదేరారు. చింతూరు–నరెడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా ఓ ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయారు. దీంతో బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న భద్రతా గోడను ఢీకొని లోతైన లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదం జరిగిన ప్రాంతం మారుమూల అటవీ ప్రాంతం కావడంతో అక్కడ మొబైల్ సిగ్నల్స్ లేకపోవడంతో సమాచారం అధికారులకు ఆలస్యంగా చేరింది. విషయం తెలుసుకున్న మోతుగూడెం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. మృతదేహాలను వెలికితీసి, క్షతగాత్రులను ఐదు పోలీస్ వాహనాలు, మూడు అంబులెన్సుల సహాయంతో చింతూరులోని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిస్తూ, మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీఎం చంద్రబాబు కూడా ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధితుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

# విజన్‌తో ముందుకెళ్తున్నాం...అద్భుతాలు సాధిస్తున్నాం

**- అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి - గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం - కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు**




**విశాఖపట్టణం, (రాజధాని వార్తలు):** ఒక విజన్‌తో ముందు కెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్ని జెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ. 1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసు కోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలాపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పా టుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్బ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకా శాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ. 1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# డబుల్ ఇంజన్‌తో రాష్ట్రంలో అభివృద్ధి

**- కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభంలో లోకేశ్**

**విశాఖపట్టణం, (రాజధాని వార్తలు):** ఏపీ ప్రభుత్వం ఐటీకి ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రుషికొండ ఐటీ పార్క్‌లోని హిల్–2పై మహతి ఫిన్టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. ఏపీని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికీ సీఎం రాత్రి పది వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీకి ఇస్తున్న ప్రాధాన్యతతో ఇతర రాష్ట్రాలు అసూయ చెందుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కంపెనీల యాజమాన్యంతో ఎలాంటి లావాదేవీలు చేయమని.. కేవలం భూమి పూజ అలాగే రిబ్బన్ కటింగ్‌లకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోతున్న ఐటీ కంపెనీలకు ఉద్యోగులు నిబద్ధతో పని చేయాలని సూచించారు. విశాఖ ప్రజలు రౌడీలను తరిమేశారని.. ఇప్పుడు విశాఖపట్నం ఒక ఎకనామిక్ రీజన్‌గా మారిందన్నారు. 2047 నాటికి ఏపీ బ్జడెట్ 2.4 ట్రిలియన్లకు చేరుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కాగా.. విశాఖ మధురవాడ ఐటీ హిల్స్‌లో పలు కార్యాలయాలకు మంత్రి భూమి పూజ చేశారు. టెక్ తమ్మిన, నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ లిమెడెట్‌కు శంకుస్థాపనలు చేశారు. హిల్–4లో సత్వాస్ వాంటేజ్ వైజాగ్ క్యాంపస్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్‌లకు మంత్రి లోకేష్ భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# "వైబ్రన్స్ 2కె26" పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,(రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని సెక్రటేరియట్‌లో కలిసి రాష్ట్రవ్యాప్త ఇంటర్–కాలేజియేట్ కల్చరల్ & టెక్నికల్ మహోత్సవం "వైబ్రన్స్ 2K26" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయమని విజయవాడలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సిబ్బంది ఆహ్వానించినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా "వైబ్రన్స్ 2K26" అధికారిక పోస్టర్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ చలవాది మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్, సెక్రటరీ & కరస్పాండెంట్ సి.ఎ డా.చిట్టా అమర్ సుదీర్, జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్, కళాశాల ట్రెజరర్ కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డా.యస్.శరవణ కుమార్, ఫెస్ట్ కో–ఆర్డినేటర్లు డా. అక్బర్, నవ్యశ్రీ మరియు యం.విక్టర్ జాన్సన్ తదితరులు మంత్రిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.




# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

**- ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున చెక్కుల అందచేత**

**- శిక్షకులకు 2లక్షల చొప్పున చెక్కులు పంపిణీ**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ. 2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ..అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టన్), పాంగి కరుణా కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉప ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**ముంబై :** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నిక య్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004–2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమా నికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివ రాజ్ పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యత లను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీ యంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# చాగంటి కోటేశ్వర రావు ప్రవచానాలు ఎంతో ఉపయోగ పడతాయి : కలెక్టర్ హిమాన్షు శుక్లా






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యములో స్థానిక కస్తురిభా కళా క్షేత్రములో విలువల విద్యా సదస్సుపై ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే ప్రవచనం నిర్వహించారు. సరస్వతి విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధనా గీతం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా శాఖల అభివురుద్ధికి తగు సూచనలు, సలాహాలు కొరకై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు సేవలు వినివినియోగానికై వారిని ప్రభుత్వ సలహాదారునిగా నియమించినదని తెలిపారు. భారతీయ సనాతన ధర్మాలతోపాటు, తల్లి తండ్రులు, గురువుల పట్ల మరియు నైతిక విలువలు తెలియచేసి విద్యార్ధులలో అవగాహన అవసరం అన్నారు. ప్రభుత్వ సలాహాదారునిగా ఆయన ఆలోచనలు, అనుభవాలు ఎంతో ఉపయోకరమని తెలిపారు .వారి ప్రవచనాలు జీవన మార్గ దర్శకమని, సమాజ మార్పునకు ఉపయోగ పడతాయని అన్నారు. జ్ఞానం మార్గాన్ని, విలువలు గమ్యానికి చేరుస్తాయని ఆయన తెలిపారు. ఉపాద్యాయులు, విద్యా వేత్తలు విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. యస్.సి.ఈ.ఆర్.టి, డైరెక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విలువలు, విద్యా సదస్సు కర్త, కర్మ ప్రవచన వాచస్పతి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు అని హృదయ పూర్వక పాదాభివందనాలు తెలిపారు. వారి ప్రవచనాలు నెల్లూరులో నిర్వచించు కోవడం గొప్ప విషయమని పరోక్షంగా వారి ప్రవచనాలు వినడమే అని నేడు ప్రత్యక్షంగా వినడం సంతోషదాయకం అన్నారు. విలువలతో కూడిన విద్యనూ అందింహడం కోసం వారిని ప్రభుత్వం సలహాదారునిగా నియమించినదని కొనియాడారు.

వారు 1958 వ సంవత్సరములోతండ్రి సుందర శివరావు, సుసీలమ్మకు జన్మించారు. వారు 42 రోజులలో రామాయణం, భాగవతం, 30 రోజులలో శివ పురాణం పూర్తీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ యఫ్.సి.ఐలో పనిచేస్తూ పదవీ విరమణ పొందారన్నారు.

వారు ప్రవచానలు ఉచితముగా చేస్తారన్నారు. అంతేకాకుండా సాప్ లో రాయబారిగా ఉన్నారని, ధర్మ నిబద్ధతనిలువెత్తు రూపం అని కొనియాడారు. అనంతరం చాగంటి కోటేశ్వర రావు విలువల విద్యా సదస్సుపై సుమారుగా 45 నిముషాల పాటు పిల్లలను, ఉపాధ్యాయులను, పిల్లల తల్లి తండ్రులను ఉద్దేశించి ప్రవచించించి అందరిని అలరించారు. కార్యక్రమ అనంతరం పలువురు విద్యార్ధిని విద్యార్ధులు నవ్యశ్రీ, సందీప్,మేఘన, ఆస్మిన్, ధనలక్ష్మి మరియు నిఖిల్ అడిగిన ప్రశ్నలకు పిల్లలకు అర్ధమయ్యేలా వివరముగా వివరించారు. తదుపరి చాగంటి కోటేశ్వరరావును సముచిత రీతిలో సత్కరిం చారు. జిల్లా విద్యా శాఖాధికారి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమములో విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లింగేశ్వర రెడ్డి, విధ్యాశాఖాదికారులు, విద్యార్ధినీ విద్యార్ధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి యూనివర్సిటీలో స్టార్టప్‌లపై వారం రోజుల సామర్ధ్య నిర్మాణ సదస్సు ప్రారంభం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టిశ్రీరాములు జిల్లా కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీకి చెందిన టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో "Capacity Building Program on Entrepreneurship & Startup Development -- From Idea to Execution" పేరుతో విద్యార్థులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు టూరిజం మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ పి.సుజాత కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువతలో స్టార్టప్‌లపై పెరుగుతున్న ఆసక్తి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఒక ఆలోచనను విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం సంప్రదాయ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, తమ సృజనాత్మకత, నైపుణ్యాలను ఉపయోగించి కొత్త వ్యాపార అవకాశా లను అన్వేషించాలని సూచించారు. స్టార్టప్‌లలో విజయం సాధించాలంటే మార్కెట్ అవగాహన, స్పష్టమైన ప్రణాళిక, టీమ్‌వర్క్, నిరంతర నవోత్తర ఆలోచనలు కీలకమని వీసీ వెల్లడించారు. విద్యార్థుల్లో వ్యాపార ధోరణిని పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం అన్ని విధాలా సహకరిస్తుందని, మంచి స్టార్ట్ అప్ ఐడియా తెచ్చిన విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కీలకోపన్యాసకులుగా పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ రూసా సీఈఓ వంశీ కృష్ణ రాయల మాట్లాడుతూ స్టార్టప్‌ల ప్రాముఖ్యత, వ్యాపార ఆలోచనలను అమలు దిశగా తీసుకెళ్లే వ్యూహాలు, ప్రస్తుత పారిశ్రామిక రంగంలో ఉన్న అవకాశాల గురించి విలువైన సూచనలు అందించారు. ఒక స్టార్టప్ విజయవంతం కావాలంటే కేవలం మంచి ఆలోచన ఉంటే సరిపోదని, దానిని అమలు చేయడానికి అవసరమైన మార్కెట్ రీసెర్చ్, ఫైనాన్షియల్ ప్లానింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ వాలిడేషన్, కస్టమర్ ఫీడ్‌బ్యాక్ వంటి దశలను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని నొక్కి చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం, వివిధ ప్రైవేట్ సంస్థలు యువ పారిశ్రామికవేత్తల కోసం అందిస్తున్న ఇంక్యుబేషన్ సపోర్ట్, ఫండింగ్ స్కీములు, స్టార్టప్ గ్రాంటులు, మెంటర్‌షిప్ అవకాశాల గురించి ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ స్టార్టప్ హబ్‌గా ఎదుగుతున్న నేపథ్యంలో, విద్యార్థులు తమ ఆలోచనలను గ్లోబల్ స్టాండర్డ్స్‌కి అనుగుణంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్టార్టప్ ప్రయాణంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో ధైర్యం, నిరంతర అభ్యాసం, నెట్‌వర్కింగ్, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుదల కీలకమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, స్టార్టప్ ప్రారంభ పద్ధతులు, వ్యాపార నమూనాలు, పెట్టుబడిదారులతో కమ్యూనికేషన్ వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, రాయల వాటికి సమగ్ర వివరణలతో సమాధానమిచ్చారు. అనంతరం సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజాత ఆధ్వర్యంలో టూరిజం మేనేజ్మెంట్ విభాగ అధ్యాపకులు అతిథులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కో-కోఆర్డినేటర్‌గా విక్రమ కుమార్ వ్యవహరించారు. టూరిజం విభాగ అధ్యాపకులు ఆచార్య జవహర్ బాబు, డాక్టర్ త్యాగరాజు, డాక్టర్ నీలమణికంట, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# హొసియరీ, రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్ కోసం కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు వాస్తవమేనా?



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో హొసియరీ మరియు రెడీమేడ్ గార్మెంట్ క్లస్టర్ కోసం ఒక కామన్ ఫెసిలిటీ సెంటర్ 2021లో ఆమోదించబడిందా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరా తీశారు. లోక్ సభలో ఈ మేరకు గురువారం పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని నిధులు విడుదల చేసిందని ప్రశ్నించారు. మార్చి, 2025 నాటికి ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉన్నా.. పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లజే సమాధానం ఇచ్చారు. మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులోని హొసియరీ & రెడీమేడ్ గార్మెంట్స్ క్లస్టర్‌లో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు ప్రతిపాదనను 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 8.2298 కోట్ల మొత్తం ప్రాజెక్టు వ్యయంతో ఆమోదించారని చెప్పారు. ఇందులో ఇప్పటి వరకు విడుదల చేసిన మొత్తం గ్రాంట్ రూ. 4.03256 కోట్లు కాగా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు 57.92% పూర్తయిందని చెప్పారు. 11.08.2025న జరిగిన జాతీయ ప్రాజెక్ట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం మార్చి, 2026 వరకు ప్రాజెక్టు పూర్తికి గడువు పొడిగించాలని అభ్యర్థించగా 21.08.2025న ఆమోదం లభించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదనల ప్రకారం కోవిడ్-19 మహమ్మారి ప్రభావం మరియు టెండర్లు & సేకరణ ప్రక్రియలో జాప్యాలు ఆలస్యానికి కారణాలుగా చెప్పారు.

# బిపిఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్‌లను ఉపయోగించుకోండి

## - మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భవనాలు నిర్మాణాలు, లే అవుట్‌ల ఏర్పాటుకు రెగ్యు లైజేషన్కు సంభందించి రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ ఫెమిలై జేషన్ స్కీమ్ (బిపిఎస్), లే అవుట్ రెగ్యులై జేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) లు అందుబాటులోకి తెచ్చినందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో లే అవుట్ల అనుమతి పొంది నిబంధనలను మీరిన యజమానులు, అనుమతికి మించి భవనాలు నిర్మించుకున్న యజమానులు వారి నిర్మాణాలు లేఅవుట్లు క్రమ బద్ధీకరించుకునేందుకు ఈ స్కీంలను అందుబాటులోనికి తీసుకువచ్చింది అన్నారు. పట్టణ పరిధిలో 9 లేఔట్‌లు, 300 పైకి ల300 పైచిలుకు గృహ నిర్మాణాలుకు నిబంధనలు మీరి నిర్మాణాలు చేపడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారందరూ వారి నిర్మాణాలు లేవట్లే ఏర్పాటు విషయంలో వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు బి పి ఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎల్ఆర్ఎస్‌కు గడువు తేదీ డిసెంబర్ 31 తో ముగుస్తుంది అన్నారు. బి పి ఎస్ ఎస్ స్కీము ఫిబ్రవరి నెలాఖరుకు ముగిస్తుంది అన్నారు. తదుపరి ఎవరు లేఅవుట్లు, ఇళ్ళ నిర్మాణాల్లో లోపాలున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు అన్నారు. ఈ విషయాన్ని గృహ యాజమాన్లు, లేఅవుట్ యజమానులు గమనించి ప్రభుత్వ ఇచ్చిన రెగ్యులేటరీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# పేద విద్యార్ధిని చదువుకు రూ. 25 వేలు ఆర్ధిక సాయం

**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఓ నిరుపేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బి ఎస్ సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బంది కావడంతో విషయం తెలుసుకున్న రమణారావు రూ. 25 వేలు ప్రోత్సాహకాన్ని అందించారు. అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ.25 వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తూన్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు




కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్, నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్,విప్పర్తి రమేష్, అంజి, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భాష ఉత్సవ్

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఆధునిక తమిళ కవి సుబ్రహ్మణ్యం భారతి సేవలు చిరస్మరణీయం అని, గొప్ప సంఘసంస్కర్త ప్రముఖ జాతీయత వాది స్త్రీ పురుష సమానత్వానికి పెద్ద పీట వేసిన ప్రముఖ కవి సుబ్రమణ్యం భారతి సేవలు ప్రతి విద్యార్థి తెలుసుకొని స్ఫూర్తి పొందాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక పిఎం శ్రీ మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం భారతీయ భాషా ఉత్సవ్ 2025 ముగింపులో భాగంగా ప్రముఖ తమిళ కవి సుబ్ర హ్మణ్యం భారతి జయంతి కార్యక్రమం స్థానిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు భారతీయ భాషల్లో ఉండే సౌందర్యాన్ని గొప్పతనాన్ని వివరించారు. తొలుత సుబ్రమణ్యం భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు వివిధ భాషల్లో పదాలను పలు భాషల్లోకి అనువదించి ఆకట్టుకున్నారు. తెలుగు హిందీ తమిళ పద్యాలను వల్లె వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కోఆర్డినేటర్ పి గిరిప్రసాద్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు జీ బేబీ రాణి, వి దుర్గాప్రసాద్, సైదునిసా బేగం, జిబి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# సత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం స్పెషల్ క్యాంప్







**విజయనగరం, (రాజధాని వార్తలు):** సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం తోటపాలెం ప్రాంతంలో ఎన్ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఆంధ్రా విశ్వవిద్యాలయం వారి మార్గదర్శకత్వంలో నేడు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తోటపాలెం కార్పొరేటర్ రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్‌చార్జ్ కరణం సూర్య తేజ, గ్రామ పెద్ద సత్య నారాయణ, జిల్లా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.చంద్ర శేఖర్, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవమణి హాజరయ్యారు. శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించటం జరిగింది. రవి చంద్ర మాట్లాడుతూ "సేవా భావం సమాజ నిర్మాణానికి ఆధారస్థంభం. యువతలో సేవా త్యాగ స్ఫూర్తిని పెంపొందించే ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలు అభినందనీయం" అని తెలిపారు. తదుపరిగా మాట్లాడిన సూర్యతేజ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో శుభ్రత, ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. తోటపాలెం ప్రాంత అభివృద్ధికి ఈ శిబిరం ఉపయోగపడుతుందని అన్నారు. తర్వాత సత్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి క్యాంప్‌లు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను టీం వర్క్‌ను నేర్పిస్తాయని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈఎన్ఎస్ సర్టిఫికెట్లు విద్యార్థుల కెరీర్‌కు చాలా ఉపయోగ పడతాయని, విద్యార్థులు ఎక్కడ వెనుకంజ వేయకుండా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. కళాశాల సంచాలకులు మాట్లాడుతూ, "విద్యతో పాటు సమాజ సేవలోనూ విద్యార్థులు ముందుండాలి. శిబిరం ద్వారా వాలంటీర్లు సామాజిక బాధ్యతను ఆచరణలో పెట్టాలి" అని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,

"11 నుండి 17 డిసెంబర్ వరకు జరిగే ఈ ప్రత్యేక శిబిరంలో స్వచ్ఛ భారత్, ర్యాలీలు, ఆరోగ్య అవగాహన, చెట్ల నాటటం, గ్రామ సేవ, కంటి వైద్య శిబిరం, పళ్ళ వైద్య శిబిరం, జనరల్ హెల్త్ చెకప్, వెటర్నరీ క్యాంప్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నాము. వాలంటీర్స్ చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు, శిబిర అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శాసనపల్లి - పెదవేమలి బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**జామి/ గజపతినగరం, గజపతినగరం, సామర్లకోట, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ పరిధిలో గల జామి మండలం శాసనపల్లి నుండి పెదవేమలి వరకు బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 6.12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఎం.ఎస్.ఎం ఈ సర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ విలేకరులకు తెలియజేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషి ఫలితంగా విజయనగరం జిల్లాలో 67 పనులకు కేంద్ర ప్రభుత్వ పథకం 'సాస్కి' ద్వారా నిధులు మంజూరు చేసిందని పార్టీ కార్యాలయం నుంచి విశ్వసనీయవర్గాలు తెలియజేశాయి. శాసనపల్లి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు, స్థానికులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఆయనకు రుణపడి ఉంటామని గ్రామాల ప్రజలు తమ కృతజ్ఞతా భావాన్ని తెలియజేశారు.



# బాలికలకు చట్టాలపై అవగాహన అవసరం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** బాలికలకు చట్టాలపై అవగాహన అవసరం అని సిడిపివో జి ఉష అన్నారు. సామర్లకోట యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హై స్కూల్‌లో గురువారం బాలికా చట్టాలపై విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని కె శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి సిడిపివో జి ఉష మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండి చైల్డ్ రైట్స్, ఫోక్సో యాక్ట్ మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తెలుసుకుంటూ ఏదైనా అవసరమైన పుడు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేసి తెలియజేయలన్నారు. ఇంకా పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉమాదేవి, నళిని, ఉపాధ్యాయులు ఏఎల్వి కుమారి, నాగమణి, రాజ వరహాలు, భద్రమ్మ, కాంతి ప్రియ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఎంఈవో ఆకస్మిక పరిశీలన

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మండల విద్యాశాఖ అధికారి వై శివరామ కృష్ణయ్య సామర్లకోట మండలం మాధవపట్టణం జమున నగర్‌లో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆకస్మికంగా సందర్శిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునితో మాట్లాడు తూ పాఠశాలలో అమలవుతున్న గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈ ప్రోగ్రాం 100 శాతం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రోగ్రాం 75 రోజులపాటు జరుగుతుందని దీని ముఖ్య ఉద్దేశం ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు చదువుతున్న పిల్లల కోసం రూపొందించడం జరిగిందన్నారు. ఇది మూడు అంశాలైన తెలుగు, ఇంగ్లీష్, లెక్కలతో ముడిపడి ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితములో చతుర్విధ పరిక్రియలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం అందరికీ వచ్చేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దే శమన్నారు. ఇది ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మధ్యా హ్నం ఒంటిగంట నుండి ప్రారంభమై మూడున్నర వరకు ఉంటుందన్నారు. అలాగే మండలంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు



కూడా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందని, వారికి కూడా ప్రతిరోజు సాయంత్రం స్లిప్ టెస్ట్‌లు నిర్వహించి వాటి మార్కులను లీప్ యాప్‌లో నమోదు చేసే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. ఇంకా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈవో పరిశీ లించి పిల్లలందరికీ స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు జయప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు రమణారావు రూ.25 వేలు ఆర్థిక సాయం

**అమలాపురం, (రాజధాని వార్తలు):** పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు గురువారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గ్రామంకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని జల్లి రమ్య ఝాన్సీ రాణి నర్సింగ్ కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదువుతుంది. చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు ప్రోత్సాహకాన్ని అందించారు. అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో రమ్యకు రూ. 25 వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు అందజేసి విద్యలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా రమ్య ఆమె తండ్రి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు చదువును ప్రోత్సహిస్తున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు కంచర్ల జాన్సన్, నేరేడుమిల్లి




శ్రీను, పరమట రాజేష్, బాలాజీ, గణేష్, విప్పర్తి రమేష్, అంజి, నాని తదితరులు పాల్గొన్నారు.

# డిశంబరు 15న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పరణ దినం



## - కలక్టరేటు ఆడిటోరియంలో 10.30 గంటలకు నిర్వహణ : జిల్లా కలక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి (ఆత్మర్పణ దినం) కార్యక్రమం డిశంబరు, 15న ( సోమవారం) ఉదయం 10.30 గంటలకు కలక్టరేటు ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గోనాలని జిల్లా కలక్టరు ఆదేశాలు జారీ చేసారు.

# నెల్లూరు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి : కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసులను పారదర్శకంగా పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వెజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లవారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్, ఎస్పీ కూలంకషంగా చర్చించారు. ప్రతి కేసు వివరాలను ఆయా డివిజన్ల డిఎస్పీలతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసు నమోదైన వెంటనే ప్రాథమికంగా విచారణ చేపట్టి, చార్జిషీటు దాఖలు చేయాలన్నారు. న్యాయపరంగా సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు సెప్టెంబరులో 147 కేసుల్లో రూ. 1.74 కోట్లు, నవంబర్‌లో 48 కేసులకు రూ. 36.75 లక్షలు నష్టపరిహారంగా చెల్లించినట్లు చెప్పారు. ఇంకా 65 కేసులకు రూ. 94లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే ఈ నగదు కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఎస్పీ డాక్టర్ అజితా వెజండ్ల మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులను రాజకీయాలు, పార్టీలకతీతంగా పారదర్శకంగా నమోదు చేస్తున్నామని చెప్పారు. ఎటువంటి అక్రమ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు అన్ని స్టేషన్ల పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కేసుల విచారణలో వేగం పెంచినట్లు చెప్పారు. బాధితులందరికీ సత్వర న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రతి కేసును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన తీరు బాగుందని, ఇదేవిధంగా ఎప్పుడూ నిర్వహించాలని కోరారు.



అన్ని కమిటీల కంటే డివిఎంసి కమిటీ చాలా కీలకమైనదని, ఈ సమావేశానికి అన్ని మండలాల తహశీల్దార్లు, స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు కూడా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. మండలాల వారీగా సామాజిక భవనాల కోసం కేటాయించిన స్థలాలు, భవనాల మరమ్మతుల వివరాలను సేకరించి, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలోని పలు సమస్యలపై ప్రస్తావించారు. కేసుల విచారణ వేగవంతం, బాధితులకు నష్టపరిహారం, ఎస్సీ ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా కేసులు సంవత్సరాల తరబడి పెండిరగ్‌లో వున్నాయని, వెంటనే విచారణ వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సభ్యులు సూచించిన అన్ని సమస్యలపై కలెక్టర్, ఎస్పీ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు వంశీకృష్ణ, పావని, డిఎస్పీలు శ్రీనివాసరావు, వేణుగోపాల్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురళీ, గంధళ్ల శ్రీరాములు, ప్రభాకర్, యేసేబు డి, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇంటా బయటా ఉత్తమ పౌరులు

నేను అనేక సంవత్సరాలుగా రాస్తున్న ఈ కాలమ్‌లో నా కుటుంబం గురించి ఎప్పుడూ ప్రస్తావించలేదు. ఇప్పుడు అందుకు ఒక మినహాయింపునిస్తున్నాను. మా అమ్మగారు గతవారం మరణించారు. మా నాన్నగారు చనిపోయిన పన్నెండు సంవత్సరాలకు ఆమె శాశ్వతంగా కన్నుమూశారు. ఇరువురూ విస్తృతంగా ప్రసిద్ధులు కారు. అయితే ఆదర్శప్రాయులు అయిన తల్లిదండ్రులు. ఆ ఆదర్శప్రాయతలో గుర్తు చేసుకోవల్సిన కొన్ని ఇతర విషయాలు ఉన్నాయి. మొహమాటంలేని స్వోత్కర్షలకు పోకుండా, వట్టి మాటలు కట్టి పెట్టి గట్టి మేలు తలపెట్టడం ద్వారా తమ దేశభక్తిని వ్యక్తం చేసిన తరానికి చెందిన విద్యావంతులు నా జననీజనకులు. ఇక్కడ వారి గురించి నేను రాస్తున్న ఉదాత్త విషయాలను పాఠకులు తమకు సంబంధ బాంధవ్యాలు ఉన్న వ్యక్తుల - తల్లిదండ్రులు, పినతండ్రులు, మేనమామలు, మేనత్తలు, ఉపాధ్యాయులు, డాక్టర్లు - జీవిత విశేషాలలోను గుర్తించగలరు. మా నాన్న సుబ్రమణియం రామదాస్ గుహ 1924లో ఊటీలో జన్మించారు. ఇరవైమూడు సంవత్సరాల తరువాత ఆయన తన కన్న ఊరును సందర్శించినప్పుడు అక్కడ పరిచయమైన విశాలాక్షి నారాయణమూర్తి అనే ఒక యువతితో ప్రేమలో పడ్డారు. రామదాస్ గుహ ఆ కాలంలో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో పిహెచ్.డి తుదిదశలో ఉన్నారు. ప్రముఖ భౌతికశాస్త్రవేత్త జి.ఎన్.రామచంద్రన్ ఆయన సహచర పరిశోధక విద్యార్థులలో ఒకరు. ఆయన కోరుకుంటే బ్రిటిష్, యూరోపియన్ లేదా అమెరికా విశ్వవిద్యాలయాలలో ఎక్కడైనా పోస్ట్ డాక్టొరల్ స్కాలర్‌షిప్ తప్పక లభించి ఉండేది. అయితే ఆయన హృదయం అంతా ఊటీలో మోసులెత్తిన ప్రేమతో నిండిపోయి ఉంది. ఆ భావోద్వేగం ఆయనను ప్రతిష్ఠాత్మక విదేశీ విశ్వవిద్యాలయంలో పరిశోధనకు కాకుండా డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎఫ్ఆర్ఐ)లో కొలువుకు నడిపించింది. విశాలాక్షి తండ్రి ఆ సంస్థలో ఉద్యోగి. మా నాన్న 1948లో ఎఫ్ఆర్ఐలో చేరారు. మూడు సంవత్సరాల అనంతరం మా అమ్మను వివాహం చేసుకున్నారు. మా నాన్న ప్రభుత్వోద్యోగుల కుటుంబానికి చెందినవారు. ఆయన సోదరుడు ఒకరు భారత వాయుసేనలో ఉన్నారు. ఒక సోదరి ఆర్మీ నర్సింగ్ సర్వీస్‌లో ఉన్నారు. ఒక బాబాయి ఆయన మాదిరిగానే శాస్త్రవేత్త. అలాగే బావమరిది కూడా. ప్రజా హితానికి తోడ్పడే పరిశోధనలకు అంకితమైనవారు. మా నాన్నగారు భారత ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన మాటల్లో గౌరవభావం ప్రతిధ్వనిస్తూ ఉండేది. చిత్తశుద్ధి ఉన్న గౌరవమది. ప్రభుత్వ ఆస్తులను ఎటువంటి పరిస్థితులలోను వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకూడదనేది ఆయన సునిశ్చిత విశ్వాసం. ఆయన తన ఉద్యోగ జీవితమంతా ఈ విశ్వాసానికి కట్టుబడి ఉన్నారు. ఎఫ్ఆర్ఐ కల్పించిన కారు సదుపాయాన్ని ఆయన వాడుకోలేదు. ప్రతి రోజూ సైకిల్‌పైనే ప్రయోగశాలకు వెళ్లి, తిరిగి సైకిల్ మీదే ఇంటికి తిరిగివచ్చేవారు. ప్రభుత్వోద్యోగ విధులను నిబద్ధతతో నిజాయితీగా నిర్వర్తించే మా నాన్న, సామాజిక సంకుచితత్వాలను నిరసించేవారు. ఆ కాలంలో ఇతర ప్రభుత్వ పరిశోధనా సంస్థలలో వలే ఎఫ్ఆర్ఐలో కూడా శాస్త్రవేత్తల విభాగంలో బ్రాహ్మణుల ప్రాబల్యముండేది. వారి కుమారులు తమ వంశావళి గురించి ఘనంగా చాటుకునేవారు. తాము, తమ తండ్రులు ఏటా తమ యజ్ఞోపవీతాలను ఎలా మార్చుకునేది సగర్వంగా చెబుతుండేవారు. మా నాన్నగారు జంధ్యం ధరించేవారు కాదు. నన్నూ ఆ ఆచారాన్ని పాటించేందుకు ప్రోత్సహించలేదు. కులపరమైన హెచ్చుతగ్గులను ఆయన ఏవగించుకునేవారు. కుటుంబ నేపథ్యమే ఆయనలో ఆ తిరస్కార వైఖరిని సృష్టించింది. ఆయన తండ్రి సోదరుడు ఆర్.గోపాలస్వామి అయ్యర్ (1878-1943) సాంఘిక సంస్కర్త. మైసూరు సంస్థానంలో అంటరానితనం అనాచార బాధితులకు ఆ దౌష్ట్యం నుంచి విముక్తి కలిగించేందుకు ఆయన చాలా పాటుపడ్డారు. మా అమ్మగారు మరింత సదాచార బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చారు. ఆమె కళాశాల విద్యాభ్యాసం మద్రాసు, ఢిల్లీ నగరాల్లో జరిగింది. డెహ్రాడూన్‌లో సమస్త కుల మతాల వారికి ప్రవేశార్హత ఉన్న ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా వృత్తి జీవితాన్ని ఆరంభించారు. తోటి వ్యక్తి విలువను ఆదాయం, సామాజిక హోదా ప్రాతిపదికన అంచనా వేసేందుకు ఆమె పూర్తి విముఖత చూపేవారు. ఈ కాలమిస్ట్ వలే కాకుండా నా తల్లిదండ్రులు తమ లౌకికవాద విశ్వాసాలను ఎన్నడూ బహిరంగంగా చాటేవారు కాదు. అవి వారి ప్రవర్తనలో సువ్యక్తమవుతుండేవి. డెహ్రాడూన్‌లో వారు అత్యంత సన్నిహితంగా ఉన్న మూడు కుటుంబాలు సిక్కు, కాయస్థ, తమిళ్ క్రైస్తవులవి. సంపన్న బ్రాహ్మణ కుటుంబాలు వంట మనిషిని నియమించుకునేవారు. తాము తీసుకునే ఆహారం శుచిగా, శుద్ధంగా ఉండాలనే భావనతో తమ శాఖకు చెందిన పురుషుడిని మాత్రమే వంటవాడుగా ఏర్పాటు చేసుకునేవారు. వంట మనిషిని పెట్టుకునే తాహతు ఉన్న నా తల్లిదండ్రులు, నాకు తెలిసిన తరువాత నియమించుకున్న వంటవాళ్లు ఇరువురూ బ్రాహ్మణేతరులే. ఆ ఇరువురూ గఢ్వాల్ హిమాలయ ప్రాంతాలకు చెందినవారు. తదనంతర కాలంలో కుల పట్టింపులను మరింతగా అధిగమించి ఒక ముస్లిమ్‌ను తమ వంటవాడుగా నా తల్లిదండ్రులు నియమించుకున్నారు. మా నాన్నగారి పర్యవేక్షణలో పిహెచ్.డి తీసుకున్నవారిలో మొదటి వ్యక్తి వి.ఎన్.ముఖర్జీ. ఆగ్రా విశ్వవిద్యాలయం ముఖర్జీకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేసేందుకు అంగీకరించిందని తెలియగానే ఆయనను మరుసటి ఉదయం ఇంటికి రమ్మని మా నాన్న ఆహ్వానించారు. ముఖర్జీ మా ఇంటికి వచ్చి కాలింగ్ బెల్ నొక్కగానే నా సోదరి వాణి, నేనూ (అప్పటికి మా వయసు వరుసగా పన్నెండు, పది సంవత్సరాలు) తలుపులు తెరిచి మా నాన్నగారు పురిగొల్పిన విధంగా 'గుడ్ మార్నింగ్, డాక్టర్ ముఖర్జీ' అని గౌరవపూర్వకంగా స్వాగతం పలికాము.

# ప్రతిపాదిత రోడ్డు విస్తరణ ప్రాంతాలను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ, జోన్-8 పరిధిలోగల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలలో భాగంగా వేపగుంట నుండి పినగాడి రోడ్డుతో పాటు జుత్తాడ రోడ్డులను విస్తరించేందుకు ప్రతిపాదించిన రోడ్ల విస్తరణ వివరాలను త్వరితగతిన ప్రణాళికాయుతంగా సిద్ధం చేసి నివేదించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, చీఫ్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. గురువారం ఆయన 8వ జోన్‌లోని వేపగుంట నుండి పినగాడి, వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే మార్గాలను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ వేపగుంట నుండి జుత్తాడ వెళ్లే ప్రతిపాదిత రోడ్డు సుమారు 6.15 కిలోమీటర్లు 80 అడుగుల రోడ్డు విస్తరణకు, వేపగుంట నుండి పినగాడి రోడ్డులో ప్రతిపాదిత రోడ్డు వేపగుంట నుండి 3.9 కిలోమీటర్లు మేర 20 అడుగుల రోడ్డు నుండి 60 అడుగుల రోడ్డు విస్తరణ చేపట్టేందుకు అవసరమయ్యే చర్యలు, ప్రణాళికలతో కార్యాచరణకు సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన ఆయా మార్గాల విస్తరణలకు సంబంధించిన రోడ్డు మ్యాప్‌లను పరిశీలించి, వేపగుంట నుండి జుత్తాడ రోడ్డుకు సంబంధించి వీఎంఆర్డీఏ, దేవస్థానం, ఫారెస్ట్, వారికి సంబంధించిన భూములు ఉన్నాయని వారందరికీ రోడ్డు విస్తరణకు సంబంధించిన కార్యచరణ చేపట్టేందుకు ఇప్పటికే ప్రతిపాదిత లేఖలను పంపించడం జరిగిందని, మిగిలిన మార్గంలో జిరాయితీ భూమి ఎంతవరకు ఎఫెక్ట్ అవుతుందో సర్వే చేసి నివేదిక త్వరితగతిన సమర్పించాలని, అలాగే వేపగుంట నుండి పినగాడి వెళ్లే మార్గంలో సుమారు 3.9 కిలోమీటర్లు 60 అడుగులు రోడ్డు విస్తరణకు గాను 2.5 కిలోమీటర్లు ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, మిగిలిన 1.4 కిలోమీటర్లు ఆర్డీఓ వారికి నివేదిక పంపించడం జరిగిందని, ఆ నివేదిక వచ్చిన వెంటనే పనులు ప్రారంభించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, డిసిపి రామ్మోహన్, ఏసిపి రామలింగేశ్వర రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్, టౌన్ సర్వేయర్లులు, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు పునరుద్ధరించాలి

## - జనవరి నెలలో చలో విజయవాడ

## - పాత్రికేయులు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** లేబర్ కోడ్ల అమ లును కేంద్రం ఉపసంహరించుకొని వర్కింగ్ జర్నలిస్టుల చట్టా లను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర సమస్య లపై జనవరి నెలాఖరులో చలో విజయవాడ కార్యక్రమం చేపట్టా లని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ఈ మేరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు గురువారం తెలిపారు. సమావేశం ఫెడరేషన్ మహాసభను విశాఖపట్నంలో ఫిబ్రవరి నెలలోగా నిర్వహించాలని రాష్ట్ర నాయకత్వము నిర్ణయించిందన్నారు. ఈ మహాసభకు ముఖ్యమంత్రిని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను అతిథులుగా పిలవాలని సమావేశం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ఫెడరేషన్ మహాసభ విశాఖపట్నంలో జరిగే నాటికి పెండింగ్‌లో ఉన్న మిగిలిన జిల్లాల మహాసభలను పరిపూర్తి చేయాలని జిల్లా శాఖలకు ఆదేశించిందన్నారు. జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించే విధంగా ఉన్న డిజిటల్ ప్రైవసీ చట్టానికి సంబంధించిన అంశంపై చర్చించేందుకు న్యాయ కోవిదులు జర్నలిస్టులతో కూడిన రౌండ్ టేబుల్ సమావేశం లేదా సదస్సును డిసెంబరు నెలాఖరులోగా విజయవాడలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ఎడిటర్స్ గిల్డ్ 35 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఐటి శాఖ ముందు ఉంచినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల సమావేశం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు. నేషనల్ అలియన్స్ జర్నలిస్ట్ (ఎన్ఏజె) ఇచ్చిన పిలుపుమేరకు జర్నలిజాన్ని కాపాడేందుకు జర్నలిస్టును రక్షించేందుకు వీలైన రీతిలో కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా శాఖలు సంసిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖలకు పిలుపు ఇచ్చిందన్నారు. సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్ట పరిచేందుకు వీలుగా అన్ని జిల్లాల కార్యవర్గాలను తక్షణం సమావేశపరిచి చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంసిద్ధం చేయాలని కోరిందన్నారు. విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రావు, ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులుతో పాటు రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల నుంచి ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. సోహార్ద ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నుంచి హాజరైన ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# గూడూరు ను జిల్లాగా సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం




**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరును జిల్లాగా సాధించేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో గూడూరును జిల్లా చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారానికి 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో ఎస్వీ. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు కూర్చున్నారు. ఈ దీక్షలకు కళాశాలల కరెస్పాండెంట్స్ శంకర్ రెడ్డి, కేఆర్.రెడ్డి, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మహబూబ్ బాషా, పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగిలాల భాస్కర్, హరిబల్లా, వేమయ్య, నాయకుల ఫయాజ్, సీపీఐ నాయకులు శశి కుమార్, బీఎస్పీ నాయకులు భాస్కర్ గౌడ్, లేబాకు సుబ్బయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, నాగేశ్వర్‌రావు, ఏఐటీ యూసీ నారాయణ, ఆటో యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ.దశరథ రామిరెడ్డి, మాట్లాడుతూ దీక్షల్లో కూర్చున్న కళాశాల విద్యార్థులకు అభినందించారు. పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ గూడూరును తిరుపతిలో కలపడం వలన ఎక్కువగా పడుతున్నది విశ్రాంత ఉద్యోగులేనన్నారు. గూడూరులో 1600 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. జేఏసీ ఉద్యమానికి తమ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుంద న్నారు. అలాగే సోమవారం 15వ తేదీన దీక్షల్లో కూర్చుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ జమాలుల్లా, ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామి రెడ్డి, మీడియా ప్రతినిధి వెంకటయ్య, సుబహాన్ జేఏసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన రామానాయుడు ట్రస్ట్

**గూడూరు, (రాజధాని వార్తలు):** రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గూడూరు మండలం విందూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, దురదృష్టవసాత్తు అతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నాడు, అతని వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృత్వంలో 30 వేల రూపాయలను రాజునేని వెంకటేశ్వర్లు నాయుడు ద్వారా అందించటం జరిగినది.

# పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ : కేటీఆర్




**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకోలేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు.పదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# మగ్గం వర్క్‌తో మహిళలకు ఆర్థిక ఆసరా



**చేజర్ల, (రాజధాని వార్తలు):** మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వర్క్ ఎంతగానో దోహదపడతాయని డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె చేజర్ల వెలుగు కార్యాలయంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్‌యస్ఇటిఐ గ్రామీణ స్వయంఉపాధి శిక్షణ సంస్థ వెంకటాచలం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువగా వుంటాయని, తద్వారా కుటుంబ పోషణకు మహిళలు కూడా తోడ్పాటు అందించేందుకు ఈ పని ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పెళ్లిళ్లు, ఫంక్షన్‌లకు మహిళలు ఎక్కువగా మగ్గం వర్క్ వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పని వారి ఆర్థికాభివృద్ధికి మంచి తోడ్పాటునివ్వగలదన్న ఆలోచనతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. 35 మంది మహిళలకు ఈ పథకంలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక ఇన్స్ట్రక్టర్‌ను నియమించి ఈ శిక్షణ ఇవ్వనున్నామన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ (కెనరా బ్యాంకు) మునిశేఖర్, అర్ యస్ ఇటిఐ డైరెక్టర్, డిపిఎం ఎల్ హెచ్ మధుసూదన్, ఎపిఎం నాగేంద్ర ప్రసాద్, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఏపిజిబి మేనేజర్లు, ఏపిఎం సుజన, సిసిలు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 75 ఏళ్లు వచ్చినా.. తలైవా.. నీకు తిరుగులేదు!



బస్ కండక్టర్ శివాజీ రావు గైక్వాడ్ నుంచి ఇండియన్ సినిమా సూపర్ స్టార్ రజినీకాంత్‌గా ఎదిగిన ప్రస్థానం ఒక అద్భుతమైన నవల లాంటిది. నేడు ఆయన 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా 60 ఏళ్లు దాటాక రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తారు, విశ్రాంతి కోరుకుంటారు. కానీ రజినీకాంత్ మాత్రం ఈ వయసులో కూడా కుర్ర హీరోలకు పోటీగా సినిమాలు చేస్తూ బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు. ఏడున్నర పదుల వయసులో ఆయన చూపిస్తున్న ఎనర్జీ చూసి ఇండస్ట్రీ మొత్తం ఆశ్చర్యపోతోంది. రజినీకాంత్ కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసినా, సూపర్ స్టార్ అనే ట్యాగ్ ను మాత్రం పదిలంగా కాపాడుకుంటూ వచ్చారు. దీనికి ప్రధాన కారణం ఆయన తనను తాను మార్చుకుంటూ వచ్చిన విధానం. ఒకప్పుడు స్టైల్, సిగరెట్ మేనరిజమ్స్‌తో అలరించిన రజినీ, ఇప్పుడు వయసుకి తగ్గ పాత్రలు ఎంచుకుంటూనే మాస్ మసాలాను వదలడం లేదు. కేవలం హీరోగానే కాకుండా, స్క్రీన్ మీద ఒక పవర్ సెంటర్ లా కనిపించడమే రజినీకాంత్ సక్సెస్ సీక్రెట్. ముఖ్యంగా ఆయన ప్రస్తుతం ఎంచుకుంటున్న సినిమాలు ఆయనలోని కసిని చూపిస్తున్నాయి. 'జైలర్' సినిమాతో తానెంత స్ట్రాంగ్‌గా ఉన్నానో నిరూపించుకున్నారు. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'జైలర్ 2' వస్తోంది. నెల్సన్ లాంటి న్యూ జనరేషన్ డైరెక్టర్‌తో వర్క్ చేయడం ఆయన అప్డేటెడ్ మైండ్ సెట్ కు నిదర్శనం. అలాగే తన మిత్రుడు కమల్ హాసన్ నిర్మాణంలో ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మరో విశేషం. వీటన్నింటి కంటే ఆసక్తికరమైన విషయం 'నరసింహా' (పడయప్పా) సీక్వెల్. దశాబ్దాల క్రితం వచ్చిన ఆ సినిమా రజినీ కెరీర్ లో ఒక బిగ్ రికార్డ్. ఇప్పుడు దానికి సీక్వెల్ ప్రకటించడం అంటే ఫ్యాన్స్‌కు పండగే. ఈ లైనప్ చూస్తుంటే ఆయన ఇప్పట్లో తగ్గేదేలే అనిపిస్తోంది. కొత్త కథలు, పాత క్లాసిక్ సీక్వెల్స్.. ఇలా రెండు పడవల మీద ప్రయాణం చేస్తూ ఈ ఏజ్ లో కూడా బిజీగా ఉండటం ఒక్క రజినీకే చెల్లింది. రజినీకాంత్ 75వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దగ్గరి నుంచి సినీ, రాజకీయ ప్రముఖులందరూ విషెస్ చెప్పడం ఆయన స్థాయిని తెలియజేస్తోంది. ఒక సామాన్య కండక్టర్ దేశం గర్వించే స్థాయికి ఎదగడం, 50 ఏళ్లుగా నంబర్ వన్ స్థానంలో కొనసాగడం అంటే మాటలు కాదు. స్టైల్, ఆ నవ్వు, ఆ నడక.. ఇవేవీ వయసుతో పాటే మారలేదు, ఇంకాస్త గ్రేస్ ను సంతరించుకున్నాయి. మొత్తానికి రజినీకాంత్ కు వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే అని మరోసారి రుజువైంది. శరీరం అలసిపోవచ్చు కానీ, ఆయనలోని నటుడు, ఎంటర్టైనర్ మాత్రం ఇంకా యవ్వనంలోనే ఉన్నాడు. రాబోయే 'జైలర్ 2', 'నరసింహా 2' సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఇంకెన్ని రికార్డులు తిరగరాస్తారో చూడాలి. ఏదేమైనా తలైవా.. నీకు తిరుగులేదు.

# కింగ్‌తో మెరిసిన శ్రీలీలా.. ఎంత క్యూట్‌గా ఉన్నారో!



ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు సినిమాల ద్వారా వచ్చిన క్రేజ్ ను ఉపయోగించుకొని పలు ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ వాటికి అంబాసిడర్లుగా కూడా వ్యవహరిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించడమే కాకుండా భారీగా ఆదాయాన్ని కూడా తమ ఖాతాలో వేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా తాజాగా నాగార్జున, శ్రీ లీలాకి సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. విషయంలోకి వెళ్తే ఒక జ్యువెలరీ సంస్థ స్థాపించబడి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పంజాగుట్ట, హైదరాబాదులో ఒక గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న నాగార్జున, శ్రీ లీలా విచ్చేసి ఈవెంట్‌ను మరింత సక్సెస్ చేశారని చెప్పవచ్చు. ఇకపోతే ఈ విషయాన్ని బిగ్ బాస్ సీజన్ 9 కార్యక్రమానికి హోస్ట్ గా వ్యవహరిస్తున్న నాగార్జున బిగ్ బాస్ వేదికగా తెలియజేసిన విషయం తెలిసిందే. ఈవెంట్ విషయానికి వస్తే.. సిల్క్ యాష్ కలర్ ప్రింటెడ్ కుర్తా ధరించిన నాగార్జున తన లుక్‌తో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. 66 ఏళ్ల వయసులో కూడా అంతే అందంగా కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈయనతో పాటు శ్రీ లీలా కూడా సందడి చేసింది. గోల్డెన్ కలర్ ట్రెండీ లెహంగా ధరించిన ఈమె సంప్రదాయంగా పువ్వులు పెట్టుకొని మరింత అందంగా కనిపించింది. మొత్తానికైతే అటు నాగార్జున ఇటు శ్రీ లీల తమ అందంతో అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా తమ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు అని చెప్పవచ్చు. నాగార్జున విషయానికి వస్తే.. 66 ఏళ్ల వయసులో కూడా వరుస సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఇటీవల వచ్చిన కుబేర, కూలీ వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ పాత్రలతో అలరించిన ఈయన.. ఇప్పుడు తన 100వ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ప్రముఖ తమిళ దర్శకుడు ఆర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాబోతున్న చిత్రం ఇది.

ఇందులో అనుష్క శెట్టి, కీర్తి సురేష్, టబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2026 మే నెలలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాగ్ 100, లాటరీ కింగ్ అనే టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమాతో ఎలాగైనా 100 కోట్ల క్లబ్లో చేరాలని నాగార్జున గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఆయన కోరికను దర్శకుడు కార్తీక్ ఏ మేరకు నెరవేరుస్తారో చూడాలి. అటు శ్రీ లీల విషయానికి వస్తే.. యంగ్ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న ఈమె ఈమధ్య కాలంలో హీరోయిన్గా వరుస అవకాశాలు అందుకుంటుంది. కానీ స్టార్ స్టేటస్ ను అయితే సొంతం చేసుకోలేదని చెప్పాలి. ఇటీవల రవితేజతో వచ్చిన మాస్ జాతర కూడా డిజాస్టర్ గా నిలిచింది. ప్రస్తుతం శివ కార్తికేయన్ తో కలిసి పరాశక్తి అనే సినిమాలో నటిస్తోంది శ్రీ లీల. అలాగే శివ కార్తికేయన్‌తో మరో చిత్రంలో కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. మరి ఈ చిత్రాలు ఎటువంటి విజయాన్ని అందిస్తాయో చూడాలి.

# చిరు, వెంకీ "నాటు నాటు" ట్రీట్..!



ఇద్దరు హీరోలు కలిసి సినిమా చేస్తుంటే ఆ హంగామా వేరే లెవెల్ ఉంటుంది. ముఖ్యంగా ఫ్యాన్స్ అంతా తెర మీద ఆ ఇద్దరు హీరోలు చేసే యాక్షన్‌ని సూపర్ ఎంజాయ్ చేస్తారు. స్క్రీన్ షేరింగ్ ఒక్కటే సూపర్ హై ఇస్తే ఇక ఇద్దరు హీరోలు అలా కలిపి స్టెప్పులు వేస్తే అది నెక్స్ట్ లెవెల్ ఉంటుంది. ఆల్రెడీ ట్రిపుల్ ఆర్‌లో నాటు నాటు సాంగ్‌తో అదరగొట్టారు ఎన్టీఆర్, రామ్‌చరణ్. ఆ సాంగ్ ఇంటర్నేషనల్ లెవెల్‌లో కూడా సెన్సేషన్ అయ్యింది. ఆర్ఆర్ఆర్‌లోని ఆ సాంగ్‌కి ఆస్కార్ కూడా వచ్చింది. ఐతే నెక్స్ట్ వార్ 2 లో ఎన్ టీ ఆర్, హృతిక్ రోషన్ కూడా కలిసి కాలు కదిపారు. ఆ సాంగ్ కూడా ఫ్యాన్స్‌ని అలరించింది. ఐతే నెక్స్ట్ ఇలాంటి ట్రీట్ మరోసారి ఫ్యాన్స్‌కి ఉండబోతుందని తెలుస్తుంది. సీనియర్ స్టార్స్ ఇద్దరు కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ సినిమాలో విక్టరీ వెంకటేష్ ఒక స్పెషల్ రోల్ చేస్తున్నారు. సినిమాలో ఒక సాంగ్ కూడా ప్లాన్ చేస్తున్నారట. ఈ సాంగ్‌లో చిరంజీవి, వెంకీ ఇద్దరు అదరగొట్టేస్తారని టాక్. అంతేకాదు ఇద్దరికి ఒక హుక్ స్టెప్ ఉంటుందని ఆ సాంగ్ రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ అంతా ఆ హుక్ స్టెప్పుతో సోషల్ మీడియా సెన్సేషన్ గా చేస్తారని అంటున్నారు. సిల్వర్ స్క్రీన్ పై ఇద్దరు సీనియర్ స్టార్స్ చేసే ఈ హంగామా ఫ్యాన్స్ కే కాదు సినీ లవర్స్‌కి కూడా సూపర్ ట్రీట్ ఇస్తుందని అంటున్నారు. ఆడియన్స్ పల్స్ తెలిసిన డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి ఇప్పటికే సూపర్ క్రేజ్ ఉంది. సంక్రాంతికి అతని సినిమా వస్తే తప్పకుండా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఇక మన శంకర వరప్రసాద్‌లో మెగా బాస్‌తో పాటు విక్టరీ వెంకటేష్ కూడా సర్ ప్రైజ్ చేయబోతున్నారు. వెంకీ, చిరు కలిసి చేసే ఈ సాంగ్ సంథింగ్ స్పెషల్‌గా ఉంటుందని తెలుస్తుంది. భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సాంగ్ బీట్స్ కూడా ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మన శంకర వరప్రసాద్ సినిమాను షైన్ స్క్రీన్ బ్యానర్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్ కలిసి నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసేందుకు వస్తుంది. వెంకటేష్‌తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న అనిల్ ఆ హిట్ మేనియా కొనసాగించేలా చిరంజీవి సినిమాలో కూడా ఆయన స్పెషల్ రోల్ ప్లాన్ చేశారు. చిరు, వెంకీ సీన్స్ మాత్రమే కాదు సాంగ్ కూడా అదిరిపోతుందని టాక్. మరి అది ఎలా ఉంటుందో చూడాలంటే సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాల్సిందే.

# అఖండ 2 ఆడుతుంటే.. హఠాత్తుగా వచ్చిన రాజాసాబ్



సాధారణంగా సినిమా ప్రమోషన్స్ అంటే ప్రీ రిలీజ్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలు లేదా సోషల్ మీడియాలో పోస్టర్లు రిలీజ్ చేయడం చూస్తుంటాం. కానీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' టీమ్ మాత్రం రూటు మార్చింది. థియేటర్లో మాస్ సినిమా చూడటానికి వచ్చిన ప్రేక్షకులకు ఊహించని షాక్ ఇచ్చి, తమ సినిమా మీద అటెన్షన్ క్రియేట్ చేసుకుంది. ఈరోజు రిలీజ్ అయిన బాలకృష్ణ 'అఖండ 2' సినిమా స్క్రీనింగ్ సమయంలో ఓ కిక్ ఇవ్వడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అసలు ఏం జరిగిందంటే.. థియేటర్లో 'అఖండ 2' సినిమా ప్రదర్శన జరుగుతుండగా, సడన్‌గా స్క్రీన్ బ్లాంక్ అయిపోయింది. కరెంట్ పోయిందేమో లేదా టెక్నికల్ సమస్య వచ్చిందేమో అని జనం కంగారు పడేలోపే.. థియేటర్ మొత్తం చిమ్మ చీకటి అలుముకుంది. ఆ వెంటనే ఆడియెన్స్ చేతిలో ఉన్న బ్యాండ్స్ నుంచి, ఫోన్ల నుంచి లైట్లు వెలుగుతూ ఒక వింతైన వాతావరణం క్రియేట్ అయ్యింది. ఈ చీకటి, ఆ వెలుగుల మధ్య పిల్లి హర్రర్ సౌండ్స్ వచ్చాయి. సరిగ్గా అప్పుడే స్క్రీన్ మీద ఒక టీజర్ ప్లే అవ్వడం మొదలైంది. బ్యాక్ గ్రౌండ్‌లో విచిత్రమైన శబ్దాలు, హార్రర్ థీమ్ మ్యూజిక్ వినిపిస్తుండగా.. స్క్రీన్ మీద మెరుపులు మెరిసినట్లు విజువల్స్ వచ్చాయి. చివర్లో 'ది రాజా సాబ్' అనే టైటిల్ లోగో రివీల్ అవ్వగానే థియేటర్ దద్దరిల్లిపోయింది. ప్రభాస్ సినిమా అని తెలియగానే ఫ్యాన్స్ కేకలతో రచ్చ చేశారు. ఒక హార్రర్ సినిమాకు ఇంతకంటే బెస్ట్ ఇంట్రడక్షన్ ఏముంటుంది? ప్రస్తుతం థియేటర్లకు వచ్చే ఆడియెన్స్ మూడ్ మాస్ వైబ్‌లో ఉంది. అఖండ 2 కోసం వచ్చేది పక్కా మాస్ ఆడియెన్స్. వాళ్ళను టార్గెట్ చేయడానికి ఇంతకంటే మంచి వేదిక దొరకదు. పైగా సినిమా జానర్ హార్రర్ కామెడీ కాబట్టి, ఆ చీకటి థీమ్, ఆ సడన్ సర్ ప్రైజ్ ఎలిమెంట్ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. పోస్టర్ రిలీజ్ చేస్తే చూసి వదిలేస్తారేమో కానీ, ఇలాంటి లైవ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తే అది చాలా కాలం గుర్తుండిపోతుంది. ఈ చిన్న గ్లింప్స్‌లోనే సినిమా రిలీజ్ డేట్‌ను కూడా అధికారికంగా ప్రకటించేశారు. 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా ఈ సినిమా రాబోతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. మారుతి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ యూనిక్ ప్రమోషన్‌తో ఆ అంచనాలు డబుల్ అయ్యాయి.

# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించిన గణబాబు









**కాకినాడ, (రాజధాని వార్తలు):** జెఎన్టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండి యన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్ యుకె, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, విశాఖపట్నం వెస్ట్ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు వాలీబాల్ ఫెదరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు పి.గణ వెంకటరెడ్డి నాయుడు (గణబాబు) ప్రారంభించారు. జెఎన్యుకె క్రీడా ప్రాంగణంలో ది.10.12.2025 బుధవారం సాయంత్రం ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గణబాబు గారు ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మరియు అర్జున అవార్డు గ్రహీత, మాజీ అంతర్జా తీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.వెంకట రమణ, గౌరవ అతిథులుగా జిల్లా మేజిస్ట్రేట్ & కలెక్టర్ సగిలి షాన్ మోహన్, ఐఏఎస్, జిల్లా అదనపు ఎస్పి పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఐపిఎస్, ఏఐయు అబ్జర్వర్ డాక్టర్ ఇ.త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గణబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాస్ఫూర్తితో ఆడి ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు. ఈ టోర్నమెంట్కు వచ్చిన క్రీడాకారులు, కోచ్లు మరియు టీమ్ మేనేజర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జెఎన్ యుకె ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. యువత క్రీడలలో రాణించడం ద్వారా జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చునన్నారు. క్రీడాకారులకు ముఖ్యంగా క్రమశిక్షణ ఎంతో అవసరమని, దీని ద్వారా అటు చదువులోను, ఇటు క్రీడలలోను రాణించగలరన్నారు. మాజీ అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి. వెంకట రమణ మాట్లాడుతూ వాలీబాల్ క్రీడాకారులు కష్టపడి ఆడుతూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. క్రీడలలో చివరి వరకు కష్టపడి ఆడినవారు ఎప్పటికైనా విజయం సాధిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్, ఐఏఎస్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. జిల్లా అదనపు ఎస్పీ పాటిల్ దేవ్జ మనీష్, ఐపిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమ ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ క్రీడాకారులు తమపై తాము నమ్మకం ఉంచుకుని బాగా రాణించినపుడే విజయం సాధించవచ్చునన్నారు. అలాగే దక్షిణ భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను, కోచ్లను, మేనేజర్లను, యూనివర్శిటీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. జెఎన్యుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ఆరికె.ప్రసాద్ మాట్లాడుతూ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు)కు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోటీల విజయవంతానికి కృషి చేస్తున్న జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు. క్రీడాకారులకు, అధికారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జెఎన్టియుకె స్టేడియం, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ సైన్సెస్ నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్లో ఇప్పటివరకు 40 మ్యాచ్లు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్డ ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యుసిఇకె ప్రిన్సిపాల్, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ మరియు టోర్నమెంట్ కన్వీనర్ డా.జి.శ్యామ్కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జి.పి.రాజు, నగర ప్రముఖులు, క్రీడాకారులు, కోచ్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత మహాసభలకు జనవరి 4న ఛలో విశాఖ

## - డిసెంబర్ 15 కార్మికుల ఇండ్లపై అరుణ పతాకావిష్కరణ

## - జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం పిలుపు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిల భారత 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనవరి 4న చలో విశాఖ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ అధ్యక్షతన జిజిహెచ్ ప్రాంగణంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్కా వెంకటరమణ మాట్లాడుతూ 1970 లో సిఐటియు ఏర్పడిందని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరంలో హైదరాబాదులో మహాసభ జరిగిందన్నారు. ప్రస్తుతం 18 వ అఖిలభారత మహాసభలు విశాఖ నగరంలో జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ లేబర్ కోడ్లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక హక్కుల రక్షణ, చట్టాల పరిరక్షణకై ఈ మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభల నేపథ్యంలో డిసెంబర్ 15వ తేదీన ప్రతి కార్మికుడు తమ ఇంటిపై అరుణ పతాక ఆవిష్కరణ చేయాలన్నారు. కార్మికుల నివాస ప్రాంతాలలో సిఐటియు మహాసభల గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. సంఘాల్లో లేని కార్మికులను సంఘటితం చేయాలని సిఐటియు పిలుపు ఇస్తోందన్నారు. ఈ సమావేశంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు జె.శేషు, ఆర్.రమేష్, ఎం.ఏసు, ఎస్. వాసు, జి. కళ్యాణ్, బి. కృష్ణవేణి, బి.మంగతాయారు, డి.శారద, బి.శ్రీకాంత్, డి. దుర్గాప్రసాద్, ఎం.రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ నజర్ స్టేట్ క్రైమ్ రిపోర్టర్గా మార్త సతీష్ కుమార్ నియామకం


## - టైగర్ అలీ నవాబ్కు ఘన సన్మానం



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** పోలీస్ నజర్ న్యూస్ స్టేట్ క్రైమ్ రిపోర్టర్గా మరియు టిడబ్ల్యుజెఎ స్టేట్ కమిటీ సభ్యులుగా కోరుట్ల పట్టణానికి చెందిన మార్తా సతీష్ కుమార్ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ ప్రకటించారు. ఈ సందర్భంగా పోలీస్ నజర్ చీఫ్ ఎడిటర్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్ను మార్త సతీష్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నియామకంపై తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు.

# అన్నవరం ఈవోగా బాధ్యతలు చేపట్టిన వేండ్ర త్రినాథరావు





**అన్నవరం, (రాజధాని వార్తలు):** అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఆర్ జే సీ వేంద్ర త్రినాథరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదనంతరం ఆఫీస్లో పాత ఈవో వీర్ల సుబ్బారావు వద్ద నుండి భాధ్యతలు స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో ఏఈవో అనకాపల్లి ప్రసాద్, ఎల్.శ్రీనివాస్, సూపరింటెండెంట్, సుబ్రహ్మణ్యం, గణపతి, రమేష్, గంటా విష్ణు, కంచిబట్ల రాంబాబు, ఈఈ రామక్రిష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన యస్.పి. అజిత వేజెండ్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మద్రాస్ బస్టాండ్ నుండి విఆర్సి సెంటర్, మార్కెట్ మీదుగా నడుస్తూ ఫుట్ పెట్రోలింగ్ స్వయంగా నిర్వహించిన జిల్లా యస్.పి. అక్కడి ప్రజలు, దుకాణదారులతో మాట్లాడుతూ పరిస్థితులను స్వయంగా పర్యవేక్షించిన యస్.పి. మహిళలు, బాలబాలికల భద్రత, రక్షణే ప్రధమ కర్తవ్యంగా, ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్థి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకుంటున్న జిల్లా పోలీసు యంత్రాంగం. ప్రజలలో ధైర్యాన్ని నింపడానికి, భద్రతా వాతావరణం కల్పించడానికి పోలీసు శాఖ పరంగా అన్ని చర్యలు. ఒకవైపు సన్నిహిత సత్సంబంధాలు మెరుగు, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, మరో వైపు పటిష్ట నిఘాకు చర్యలు. రాత్రి వేళ తిరిగే ఆకతాయిలపై, ఓపెన్ డ్రింకింగ్ మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు. గంజాయి త్రాగినా అమ్మినా, రవాణా చేసినా, సాగు చేసినా కఠిన చర్యలు తీసుకోబడతాయి. అటువంటి వారు ఉన్న ఎడల వారి వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల నియంత్రణకు, సమస్యాత్మక మరియు నేరములు అధికంగా జరగడానికి ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి,



భవిష్యత్తులో వాటిని నివారించుటకు ఫుట్ పెట్రోలింగ్ అమలు. ఎప్పటికప్పుడు సదరు ప్రాంతాలలో ప్రజలతో మమేకమై ఎప్పటికప్పుడు అక్కడ జరిగేటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించడం, నియంత్రణ చర్యలు అందుకు ప్రజల సహకారం, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిని కూడా పోలీస్ శాఖ తీసుకునే చర్యల్లో భాగస్తులుగా చేయడం జరుగుతుంది.

# ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజుకి కృతజ్ఞతలు

**ముమ్మిడివరం, (రాజధాని వార్తలు):** ముమ్మిడివరం నియోజకవర్గ రహదారులకు మహర్దశ, కూటమి ప్రభుత్వం నుంచి రూ. 24.86 కోట్ల భారీ మంజూరులు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న గ్రామీణ రహదారులను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం AP Rural Roads Strengthening Project - PRR (Plain) Grant ద్వారా కీలక అభివృద్ధి పనులకు భారీ నిధులను ఆమోదించింది. ఈ ప్రతిపాదనలు గౌరవ ఉప ముఖ్యమంత్రి & పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, గౌరవ ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు నిరంతర కృషి చేసి ఈ మంజూరులు సాధించారు. నియోజకవర్గంకు మంజూరులు తాళ్ళరేవు మండలం : 1. NH-216 నుండి రామన్నపాలెం - బొడ్డు వానిలంక వరకు రహదారి బలపరచడం - 1.06 కిమీ 58 లక్షలు. 2. బొడ్డువానిలంక గ్రామానికి వెళ్లే అత్రేయపాయపై వంతెన నిర్మాణం - 0.10 కిమీ - 13 కోట్లు. కాత్రేనికోన మండలం : 3. పల్లంకుర్రు R&B రహదారి నుండి ఉప్పలగుప్తం R&B రహదారి వరకు (వయా సిహెచ్.గున్నేపల్లి - దేవరపల్లి) రహదారి బలపరచడం - 1.71 కిమీ - 61 లక్షలు. 4. చల్లపల్లి R&B రహదారి నుండి నీల్లరేవు (అడవిపేట - చిర్ర - యానాం రోడ్ మార్గంగా) రహదారి బలపరచడం - 19.27 కిమీ - 10.67 కోట్లు. నేషనల్ హైవే 216 నుండి రామన్నపాలెం 1.06 కి మీ - రూ



58 లక్షలు లక్షలు ఆత్రేయ గోదావరిపై బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం 13 కోట్ల రూపాయలు. మొత్తం : 4 పనులు - రూ. 24.86 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం. తాళ్ళరేవు మండల ప్రజల తరుపున శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి & పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మత్స్యకారుల పక్షపాతి టిడిపి

## - ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌లకు రుణపడి ఉంటాం - మత్స్యకారుల ఇబ్బందులు తెలుసుకునేందుకే గ్రామాలలో పర్యటన - మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు





**అల్లవరం, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ అంటేనే మత్స్యకారుల పక్షపాతి అని మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మత్స్యకార గ్రామాలైన బొడసకుర్రు, గోడితిప్ప, రెబ్బనపల్లి, ఆరగట్లపాలెం, ఓడలరేవు, నక్కారామేశ్వరం, వాసాలతిప్ప, ఎస్ యానం, ఎన్ కొత్తపల్లి గ్రామాలలో ఆయన గురువారం పర్యటించి మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌లకు మత్స్యకారుల తరఫున రుణపడి ఉంటానని పెద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు గ్రామాలలో పర్యటించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు గ్రామాలలో పర్యటించి మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి వివరించేందుకు పర్యటిస్తున్నట్లు పెద్దిరాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అందులో భాగంగానే జీవో నెంబర్ 217 రద్దు చేయడం జరిగిందన్నారు.మత్స్యకారుల పట్ల ఉన్న ప్రేమకు ఇదే నిదర్శనమన్నారు. చేపల వేట నిషిద్ధ సమయంలో మత్స్యకార జీవనభృతి రూ. 10 వేల నుండి రూ.20,000 వేలకు పెంచారని, ప్రమాదవశాత్తు మత్స్యకారులు చనిపోతే ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని, మత్స్యకారులకు 50 సంవత్స రాలకే పింఛన్ ఇవ్వటం జరుగుతుందని పెద్దిరాజు అన్నారు. ప్రభుత్వం త్వరలోనే ఆదరణ 3 పథకం ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఆదరణ పథకం కింద ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటా యించిందని లబ్ధిదారులు రూ. లక్ష నుండి రూ.5 లక్షల వరకు రుణం పొందవచ్చునన్నారు. బోట్లు, వలలు, వ్యాన్లు, ఇతర చేతి పని వారికి కావలసిన పనిముట్లను ఈ పథకం ద్వారా లబ్ది పొందవచ్చునని ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మత్స్యకారులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం భావిస్తుందని అందులో భాగంగానే మత్స్యకార గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని చైర్మన్ పెద్దిరాజు అన్నారు. సముద్రంలో ఓఎన్జిసి, రిలయన్స్ వంటి ఆయిల్ సంస్థల డ్రిల్లింగ్, పైప్లైన్‌లు, ఆయిల్ వ్యర్థాలను సముద్రంలోనికి వదిలి వేయటం వంటి కార్యకలాపాలతో మత్స్య సంపద నశించిపోతుందని. గాడిమొగలో రిలయన్స్ ఇస్తున్న మాదిరిగానే మత్స్యకారులందరికి పరిహారం అందించాలని, బోట్లు రిజిస్ట్రేషన్‌లు చేసే సమయంలో ఫిషరీస్ డిపార్ట్మెంట్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని పలు సమస్యలను మత్స్యకారులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారులు తెలిపిన సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చైర్మన్ పెద్దిరాజు హామీ ఇచ్చారు. అనంతరం ఓడలరేవు గ్రామస్తులు చైర్మన్ పెద్దిరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొల్లు సత్యనారాయణమూర్తి, మత్స్యకర నాయకులు లంకె భీమరాజు, కొల్లు విష్ణుమూర్తి, కొప్పాడి రామకృష్ణ, కొల్లు త్రిమూర్తులు, రేఖాడి వర్మ మల్లాడి భాను, పాల వెంకటేశ్వరరావు, అవనిగడ్డ త్రిమూర్తులు, రేకాడి శేషగిరి, కోలా సహదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# క్వాయర్ టెక్నాలజీ మ్యాట్‌లతో రహదారులు పటిష్టం

## - రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్ - క్వాయర్ టెక్నాలజీ జియో టెక్స్టైల్ మాట్స్‌తో మరింత మన్నికతో బీటీ రహదారి నిర్మాణం







**అల్లవరం, (రాజధాని వార్తలు):** రోడ్ల నిర్మాణంలో క్వాయర్ టెక్నాలజీ మ్యాట్ల వినియోగంతో సాధారణం కన్నా 5 సంవత్సరాలు మన్నిక పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండల పరిధిలోని ఎంట్రీకోన, ఓడలరేవు గ్రామలలో క్వాయర్ టెక్నాలజీ మ్యాట్లతో నిర్మిస్తున్న బీటి,సీసీ రోడ్ల నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంట్రుకోనలో కాయర్ టెక్నాలజీ జియో టెక్స్టైల్ మాట్స్ ఉపయోగించి సుమారు 500 మీటర్ మేర రూ.1.46 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కాయర్ టెక్నాలజీ మ్యాట్ల వినియోగం ద్వారా లూజు మట్టి తొందరగా జారి పోకుండా రోడ్డుకు మరింత పటిష్టతను సమకూర్చి సాధారణం కన్నామరో 5 సంవత్సరాల మన్నిక ఉండేలా దోహదపడుతుందని అన్నారు. డెల్టా ప్రాంతమైన కోనసీమ జిల్లాలో టెక్నాలజీ సత్ఫలి తాలను ఇవ్వడంతో పంచాయతీరాజ్ రహదారులు భవనాలశాఖ, జల వనరులు, డ్రైనేజీ విభాగాల సమన్వయంతో వివిధ రకాల రహదారులు, కాలువ, ఏటి గట్లు, డ్రైనేజీ గట్ల పటిష్టతలో ఈ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాటికోన బిఎంట్రీకోన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే లింక్ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. అనంతరం ఓడలరేవులో 12 అడుగులు ఉన్న బీటి రోడ్డును ఓఎన్జిసి నిధులతో 24 అడుగుల విస్తరించి నిర్మిస్తున్న సిసి రహదారి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఓఎన్జిసి వారికి మాత్రమే ఉపయోగపడే 24 అడుగుల రహదారి విస్తరణలో తమ భూములు కోల్పోయామని తామంతా నిరుపేదలమని మాకున్న 5.10 సెంట భూమిలో కొంత భాగాన్ని రహదారి నిర్మాణంలో కోల్పోయమని ఓడలరేవు గ్రామస్తులు కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఓఎన్జిసి అధికారులతో మాట్లాడి తాము కోల్పోయిన భూములకు నష్టపరి హారం ఇప్పించాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. పంచ నది కాలువకు గ్రామం వైపు ఉన్న గట్టుకు పలుచోట్ల గండ్లు పడి ఉప్పునీరు నివాస ప్రాంతాలను, వ్యవసాయ భూములను ముంచెత్తుతోందని గండ్లను పూడ్చి కాంక్రీట్ వాల్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వివరిం చారు. గ్రామస్తుల సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజనీర్ పులి రామకృష్ణా రెడ్డి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్యం రాంబాబు, సహాయ ఇంజనీర్ దుర్గా కొండలరావు, తహసిల్దార్ నరసింహారావు, సర్పంచ్ మల్లాడి మంగాయమ్మ ఉమామహేశ్వరరావు, తిక్కిరెడ్డి శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, పశ్చిమాల ఏడుకొండలు, కొల్లు విష్ణు మూర్తి, కొప్పాడి రామకృష్ణ, నాతి లెనిన్ బాబు, రేకాడి శేషగిరి, మల్లాడి భాస్కర్‌రావు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్లు, వంతెనల అభివృద్ధికి సహకరించండి

## - గోదావరి డెల్టా ప్రాంతంలో రోడ్లు, వంతెనలు అభివృద్ధికి చర్యలు తీసుకోండి : ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గోదావరి డెల్టా ప్రాంతంలో కీలక రహదారులు, వంతెనలు అభివృద్ధి చేయాలని లోకసభలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ అమలాపురం పార్లమెంట్ పరిధిలోని అనేక గ్రామీణ ప్రాంతాలతో పాటు తీర ప్రాంత గ్రామాలు ఉన్నాయని వీటిలో మత్స్యకారులు అధికంగా ఉన్నారని తెలిపారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు చిన్న చిన్న రహదారులు, ఇరుకైన వంతెనలే ఆధారమన్నారు. అయితే ప్రస్తుత రవాణా అవసరాలకు, విపత్తు సమయంలో సహాయక చర్యలకు ప్రస్తుతం ఉన్న చిన్న రహదారుల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తీర ప్రాంతాల్లో తరచూ సంభవించే తుఫానులు, వరదలు సమయంలో ఈ రహదారులే కీలకమని వివరించారు. ప్రస్తుతం ఉన్న ఇరుకు వంతెనలు, రోడ్లులోనే ట్రాఫిక్, అత్యవసర వాహనాల రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రమాద ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అంబులెన్స్‌లు రాకపోకలకు, సహాయ బృందాల సామాగ్రి తరలించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అత్యవసరంగా కాట్రేనికోన మండలంలోని పల్లం గ్రామాన్ని ప్రధాన భూభాగంతో కలిపే నీళ్లరేవు వంతెన రహదారి అలాగే ఐ పోలవరం మండలం జి మూలపొలం-పల్లం కుర్రు గ్రామాల మధ్య వంతెన, రహదారి, గుత్తెన దీవి, గోగుల్లంక గ్రామాలను కలిపే వంతెన, రహదారి నిర్మాణం అదేవిధంగా ఐ పోలవరంలో ఉన్న పి ఐ పి కాలువ గట్టు రోడ్డు నిర్మాణం చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామాల్లో నివాసాలు ఉంటున్న ప్రజల భద్రతకు, రాకపోకలకు కీలకమైనవని వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన కింద ఈ వంతెనలు, రహదారులు బలోపేతం చేసి స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎంపీ హరీష్ బాలయోగి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బీజేపీ జిల్లా కార్యాలయంలో కిసాన్ మోర్చా జిల్లా పదాధికారుల నియామకం

## - నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు అన్ని విధాలా పార్టీకి అందుబాటులో ఉంటాను - భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పాట్నూరు వెంకట కృష్ణారావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎన్ పరశు రామరాజు ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణారావు విశాఖ జిల్లా కిసాన్ మోర్చా పదాధికారులకు నియామక సమావేశం జరిగింది. మరియు కిసాన్ మోర్చాలో జిల్లా నూతన బాధ్యతలు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ట్రెజరూ,కార్యదర్శులు, సోషల్ మీడియా కన్వీనర మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొత్త కమిటీ నియామకం జరిగినది. విశాఖ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు పొట్నూరు వెంకటకృష్ణారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు అన్ని విధాలా పార్టీకి అందుబాటులో ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణారావుకి కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు పివివి ప్రసాద రావు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామేష్ అయ్యగారు, డిపి జెస్ వి రత్నం, మరియు కిసాన్ మోర్చా జిల్లా పదాధికారుల అందరూ అభినందనలు తెలియజేశారు.

# స్క్రబ్ టైఫస్ వైరస్‌కు భయపడాల్సిన అవసరం లేదు

**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో విస్తరిస్తున్న స్క్రబ్ టైపస్ వైరస్ వ్యాధి వల్ల ఎలాంటి ప్రమాదం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకుం టే చాలు అని గూడూరు ప్రభుత్వ ఏరియా ప్రాంతీయ ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరిడెంట్ డాక్టర్ వెంకట చలపతి గౌడ్ తెలిపారు. గురువారం గూడూరు పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణంలో ఇన్చార్జి సూపరింటెండెంట్ మాట్లాడుతూ పురుగు ద్వారా ఈ స్క్రబ్ టైఫస్ వస్తుందని, పొలాలు, ఇతర చోట్ల పనులు చేసేటప్పుడు గ్లౌజులు వేసుకోవడం, పూర్తిగా కప్పుకుంటే మేలని తెలిపారు. పురుగు కుట్టిన చోట నల్ల మచ్చ రావడం, నాలుగు రోజుల పాటు జ్వరం ఉంటుందని, వెంటనే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రికి వస్తే మందులు ద్వారా నయం చేయవచ్చని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసన్న, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి ఆశీస్సులు విశాఖపై ఉండాలి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** శ్రీ కనకమహాలక్ష్మి ఆశీస్సులు విశాఖపై ఉండాలని వైసీపీ పార్టీ నాయకులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు మూడవ గురువారం పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవోపేతంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా వాసుపల్లి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి గర్భాలయంలో పంచామృతాభిషేకంతో పూజలు చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మూడవ గురువారం అమ్మవారిని దర్శిం చుకుని ఆమె ఆశీస్సులు పొందడానికి వేలాది మంది భక్తులు తరలి రావడం జరిగిందన్నారు. కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లిగా పేరున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విశాఖతో పాటు ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి అమ్మవారు దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు



తరలి వచ్చారని చెప్పారు. పిల్లలనుంచి వృద్ధుల వరకు భక్తి ప్రపత్తులతో అమ్మవారిని దర్శించుకుని ఆమె కరుణాకటాక్షాలు పొందారన్నారు. అమ్మవారిని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి మంచే జరుగుతుందని చెప్పారు. విశాఖపై అలాగే ఈ ప్రాంత ప్రజలపై ఆమె చల్లని చూపులు ఉండాలని ఉండాలని కోరుతున్నట్లు ఆయన ఆకాంక్షించారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ శారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# 29వ వార్డులో ప్రమాదాత్మకంగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ తొలగింపు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డులో భుజంగరావుపేట ఏరియాలో కరెంట్ పోల్ విరిగి పోయి ఉన్నదని ప్రమాదాత్మకంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్నదని వచ్చిన పిర్యాదుల మేరకు 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ స్ట్రీట్ లైట్ అధికారులతో మాట్లాడి తక్షణమే పోల్ తొలగించాలని నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా తక్షణమే స్పందించిన అధికారులు 29వ వార్డులో తక్షణమే స్పందించిన అధికారులు సిబ్బందితో పోల్ ను తొలగించారు. రేపటిలోగా నూతన వీధి దీపాలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. తదుపరి స్థానిక మహిళలు డ్రైన్లు మరియు సి.సి రోడ్లు కూడా మరమత్తులు చేయించాలని తెలియజేయగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ దృష్టికి ఇది వరకే సమస్యలు తీసుకు వెళ్లామని 29వ వార్డులో ప్రతి సి.సి డ్రెయిన్లు, సి.సి రోడ్లు, బి.టి రోడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో పూర్తి చేస్తామని, ప్రతి ఏరియాలో కమ్యూనిటీ హాలు నిర్మాణాలు, స్పోర్ట్స్ క్లబ్లు కూడా నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ స్థానికులకు తెలియజేశారు. ప్రతి పని నిర్మాణా త్మకంగా జరుగుతుందని, కార్యాచరణ రూపొందించారని ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజల్లో ఉండమని మాకు తెలియజేసారని ప్రతి ఏరియాలో కూడా టీమ్గా ఏర్పడి సమస్యలు తీర్చడానికి జనసేన నాయకులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ప్రణాళికబద్ధంగా సమస్యలు పరిష్కారం చేస్తూ, ఒకప్పుడు నాయకుల చుట్టూ ప్రజలు తిరిగే వారని ఇప్పుడు సమస్యలు తెలుసుకుని మరి మా ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కారం చేయడం ఆనందంగా ఉన్నదని స్థానికులు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ మరియు కూటమి కాయిత శ్యామల, ఒమ్మి సాయి, కంచుబోయిన శ్రీను, కాయిత సతీష్ పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ వారి సౌజన్యంతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





విశాఖపట్నం, (రాజధాని వార్తలు): రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ సౌజన్యంతో రాంపురం గవర్నమెంట్ హైస్కూల్లో ఆరు లక్షల రూపాయలు వంటగది స్టోర్ నిర్మించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని నూతనంగా నిర్మించిన వంటగది స్టోర్ రూమ్ను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రొటరీ క్లబ్ కపుల్స్ సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రాంప్రసాద్ శోభన్ మాట్లాడుతూ కొన్నాళ్ల క్రితం భీమునిపట్నంలో సాగునీటి పథకాన్ని కేజీహెచ్లో మందులు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాల అనంతరం స్కూల్ విద్యార్థులకు ఆట వస్తువులు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, కె.రాము, సీనియర్ నాయకులు జామి గంగు నాయుడు, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయితే సింహాచలం, ఎంపీటీసీ గండి హిమబిందు, నాగభూషణం, బిజెపి కన్వీనర్ గొర్ల రామానాయుడు, మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణ రావు, జనసేన మండల ప్రెసిడెంట్ కొరుపోలు రామనాయుడు, ఏంసి డైరెక్టర్ ఆర్.ఎస్. నాయుడు, ముమ్మన సతీష్, సీనియర్ నాయకులు బయలుపూడి హరగోపాల్, నీటిపల్లి మహేష్, గొర్లి అప్పారావు, దాడి భోగలింగం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణాభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పనులు ప్రారంబిస్తున్నట్లు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. స్థానిక గమళ్ళపాళెం ప్రాంతంలో క్యాంపు కార్యాలయంలో ఆయన అధికారులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పనులపై కమిషనర్ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో జరిగిన, జరగబోయే అభివృద్ధి పనులకు సంబందించి ఎవరికైనా అభ్యంతరాలు, అనుమానాలుంటే తమ ద్రుష్టికి తీసుకు రావాలని సూచించారు. అందుకే సమావేశానికి కమిషనర్ను ఆహ్వానించామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, గూడూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీ ధర్మరాజు స్వామి దేవస్థానం చైర్మన్ వాటంబేటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మగ్గం వర్క్తో మహిళలకు ఆర్థిక ఆసరా

**చేజర్ల, (రాజధాని వార్తలు):** మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ వర్క్ ఎంతగానో దోహదపడతాయని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె చేజర్ల వెలుగు కార్యాలయంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యస్ఇటిఐ గ్రామీణ స్వయంఉపాధి శిక్షణ సంస్థ వెంకటాచలం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణను నిర్వహిం చనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఎక్కువగా వుంటాయని, తద్వారా కుటుంబ పోషణకు మహిళలు కూడా తోడ్పాటు అందించేందుకు ఈ పని ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లకు మహిళలు ఎక్కువగా మగ్గం వర్క్ వైపు మొగ్గు చూపుతున్నారని, ఈ పని వారి ఆర్థికాభివృద్ధికి మంచి తోడ్పాటునివ్వగలదన్న ఆలోచనతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. 35 మంది మహిళలకు ఈ పథకంలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక ఇన్స్ట్రక్టర్ను నియమించి ఈ శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ (కెనరా బ్యాంకు) మునిశేఖర్, అర్యస్ ఇటిఐ డైరెక్టర్, డిపిఎం ఎల్ హెచ్ మధుసూదన్, ఎపిఎం నాగేంద్ర ప్రసాడ్, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఏపిజిబి మేనేజర్లు, ఏపిఎం సుజన, సిసిలు, మహిళలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan